క్లుప్తంగా

వైఎస్సార్ జయంతి కార్యక్రమాలకు తరలిరావాలి

టెక్కలి: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం కోటబొమ్మాళిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మండల పార్టీ అధ్యక్షుడు ఎస్.హేమసుందర్‌రాజు కోరారు. సోమవారం కోటబొమ్మాళిలో మాట్లాడుతూ.. స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు, నాయకులు రోణంకి ఉమా మల్లయ్య, బొడ్డు వెంకటరమణ, శివారెడ్డి ఉన్నారు.

రేపటికి సీజీఆర్‌ఎఫ్ వాయిదా

టెక్కలి: విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందు కు మంగళవారం నిర్వహించాల్సిన సీజీఆర్‌ఎఫ్ కార్యక్రమాన్ని బుధవారానికి వాయిదా వేసినట్టు ఈఈ జి.శంకరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని అనివార్య కారణాలతో తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించారు. వినియో గదారులు ఈ మార్పును గమనించాలని కోరారు.

జగనన్న లేఅవుట్ పరిశీలన

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో ఆంజనేయపురం గ్రామం సమీపంలో గత ప్రభుత్వంలో కేటాయించిన జగనన్న లేఅవుట్‌ను ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. లేఅవుట్‌లో మౌలిక వసతుల కల్పన పై ఆరా తీశారు.



సార్వత్రిక సమ్మెకు మద్దతుగా బైక్ ర్యాలీ

కంచిలి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల తొమ్మిదో తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాలు, రైతు, ప్రజా సంఘాల ప్రతినిధులు కంచిలిలో సోమవారం బైక్ ర్యాలీ చేపట్టారు. సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ, రైతు సంఘం మండల కార్యదర్శి కప్ప గోపీనాథ్, కొబ్బరి కార్మిక సంఘం మండల కార్యదర్శి పిట్ట క్రిష్టారావు పాల్గొన్నారు.

సోంపేట: దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోంపేటలో సీఐటీయూ ప్రతినిధులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ, నాయకులు పి.చిరంజీవి, సింహాచలం పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో సీట్లు కేటాయించాలి

టెక్కలి: వసతి గృహాల్లో విద్యార్థినుల కు పూర్తిస్థాయిలో సీట్లు కేటాయించా లని ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి ఆదేశించారు. టెక్కలి బీసీ బాలికల కళాశాల వస తి గృహంలో సీట్లు మంజూరు చేయకపోవడంపై ఇటీవల పలు విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన నేపథ్యంలో సోమవారం ఏబీసీడబ్ల్యూఓ త్రినాథరా వుతో పాటు వార్డెన్ శ్రావణిలను ఆర్డీవో విచారించారు. ఇతర ప్రాంతాల నుంచి టెక్కలిలో చదువుతున్న విద్యార్థినులకు కచ్చితంగా వసతి గృహంలో సీట్లు ఇవ్వాలని ఆదేశించారు.

‘బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ’ సభను విజయవంతం చేయండి

కాశీబుగ్గ: కాశీబుగ్గ పాతజాతీయ రహదారి సమీపంలోని టీకేఆర్ కల్యాణ మండపంలో ఈనెల తొమ్మిదో తేదీన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరగనున్న ‘బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు కాశీబుగ్గ-పలాస మున్సిపాలిటీలో సోమవారం ప్రచారం చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు శిష్టు గోపి, నాయకులు శంకర్‌పండా, గుజ్జు జోగారావు, బమ్మిడి సంతోష్ తదితరలు పాల్గొన్నారు.

మందస: మందస మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ డొక్కరి దానయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి అగ్గున సూర్యరావు, పార్టీ మండల అధ్యక్షులు దల్లీ జాన కిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు చంద్రమ్మ తదితరులు ప్రచారం చేశారు.

నందిగాం: ఈ నెల 12న టెక్కలి ఆదిత్య కల్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అధ్యక్షతన బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ’పై నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి కోరారు. దిమిలాడ, దేవళభద్ర, లఖిదాసుపురం,సుబ్బమ్మపేట, మెండ్రాయివలస తదితర గ్రామాల్లో పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షుడు తమిరి ఫాల్గుణరావు, చిన్ని జోగారావు, పోలాకి మోహనరావు తదితరులున్నారు.

నాయకుల పరామర్శ

వజ్రపుకొత్తూరు: కొండవూరు గ్రామానికి చెందిన కొరికాన చైతన్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మృతుని కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి సంతాపం తెలియజేశారు.

సోంపేట: మండలంలోని పలు గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ నిమ్మన దాస్ సోమవారం పరామర్శించారు. సోంపేట మేజర్ పంచాయతీలో వార్డు మెంబర్ తోట డిల్లీ తండ్రి మోహనరావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని , బారువ మేజర్ పంచాయతీకి చెందిన చొక్కళ కాశీప్రసాద్ చనిపోవడంతో అతని కుటుంబాన్ని, మామిడిపల్లి గ్రామానికి చెందిన గొరకల లింగరాజు తండ్రి కేశవరావు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు.









